క్లుప్తంగా

నేటి నుంచి గంగజాతర

చిత్తూరు రూరల్ (కాణిపాకం): చిత్తూరు నగరం న్యూ ప్రశాంత్‌నగర్‌లో మంగళవారం నుంచి గంగజాతర ఘనంగా నిర్వహించనున్నట్లు గంగజాతర కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 5 గంటలకు తొలిపూజ జరుగుతుందన్నారు. 6 గంటలకు భక్తులు ఊరేగింపుగా వస్తూ అంబలి సమర్పించనున్నట్లు వివరించారు. రాత్రి 7 గంటలకు కుంభ సమర్పణ, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఓం శక్తి భక్తుల విన్యాసాలతో బుధవారం సాయంత్రం అమ్మవారి నిమజ్జనాన్ని నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు.

ఘనంగా రాహుకేతు పూజలు



మొగిలిశివాలయంలో రాహుకేతు పూజలు చేస్తున్న భక్తులు

బంగారుపాళెం: మండలంలోని మొగిలి శివాలయంలో సోమవారం రాహుకేతు పూజలను ఘనంగా నిర్వహించారు. స్వయంభు శ్రీకామాక్షి సమేత మొగిలీశ్వర స్వామి మూలవర్లకు ఉదయం అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం ఆవరణలో రాహు, కేతు, సర్పదోష నివారణ పూజలు చేపట్టారు. ప్రత్యేక పూజల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని దోషనివారణ చేసుకున్నారు. అనంతరం మొగిలీశ్వరస్వామిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం ఆలయం వారిచే భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ మునిరాజు, ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

శ్రీవారి పాదాల ప్రతిష్టాపన



పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

చిత్తూరు కార్పొరేషన్: స్థానిక పాతకలెక్టరేట్ ఆవరణలోని శ్రీ కామాక్షి అంబికాదేవి సమేత శ్రీ సదాశివేశ్వరసామి దేవాలయంలో సోమవారం మూలవర్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఏకాదశి నాడు వెంకటేశ్వరస్వామి విగ్రహం ముందు ఉదయం ప్రత్యేక పూజలు చేసి పాదాలను ప్రతిష్ఠించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్ ప్రారంభం



అన్నా క్యాంటీన్‌లో అల్పాహారం తీసుకుంటున్న ఎమ్మెల్యే, కమిషనర్ తదితరులు

చిత్తూరు అర్బన్: నగరంలోని పుత్తూరు రోడ్డులో అన్నా క్యాంటీన్‌ను పునఃప్రారంభించారు. ప్రభుత్వ ఐటీఐ పక్కన ఉన్న అన్నా క్యాంటీన్‌ను స్థానిక ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్‌తో కలిసి కలెక్టర్ షణ్మోహన్ సోమవారం సాయంత్రం ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలతో పేదలకు రూ.5కే అల్పాహారం, మధ్యాహ్న భోజనం పెట్టడానికి అన్నా క్యాంటీన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. చిత్తూరులో ఎమ్మెల్యే సాకారంతోనే త్వరగా క్యాంటీన్ ప్రారంభించామన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆరు అన్నా క్యాంటీన్‌లను యుద్ధ ప్రాతిపదికన అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. జిల్లాలో పేదల ఆకలి తీర్చడానికి అన్నా క్యాంటీన్‌లను వీలైనంత త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తామని జేసీ శ్రీనివాసులు అన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అరుణ, టీడీపీ నాయకులు దొరబాబు, మనోహర్, హేమలత, యువరాజులు నాయుడు, సీకే సాయికృష్ణ రెడ్డి, అశోక్ ఆనంద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మామిడికి గిట్టుబాటు ధర కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

చిత్తూరు రూరల్ (కాణిపాకం): మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు రాయపనేని హరికృష్ణ మాట్లాడుతూ గత ఏడాది కంటే ఈ ఏడాది మామిడి పంట పూర్తిగా దెబ్బతిందన్నారు. మరోపక్క గుజ్జు పరిశ్రమ యజమానులు, వ్యాపారులు కుమ్మక్కై రైతులను నిలువున దోచుకుంటున్నారని వాపోయారు. తోతాపురి టన్ను రూ.28 వేలు పలుకుతున్నప్పటికీ కేవలం రూ.23వేలకే కొనుగోలు చేస్తున్నారని మండిపడ్డారు. తోతాపురి టన్నుకు రూ.30 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా రైతులతో కలిసి కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సురేంద్రనాథ్, సీనియర్ నాయకులు వెంకటరత్నం ఏఐకేఎంఎస్ తిరుపతి జిల్లా అధ్యక్షులు వెంకటయ్య, ఉమాపతి నాయుడు వెంకటరమణారెడ్డి, సుదర్శన్ నాయుడు, మహిళా సంఘం నాయకులు లత పాల్గొన్నారు.



చిత్తూరు: ఈద్గాలో ప్రార్థనకు హాజరైన ముస్లింలు



ప్రత్యేక ప్రార్థనలో ముస్లింలు




పూతలపట్టు ఈద్గాకు హాజరైన ముస్లింలు



చిత్తూరు: మత గురువుల సందేశం వింటున్న ముస్లింలు

త్యాగనిరతిని చాటిన బక్రీద్

- ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు
- పేదలకు విరివిగా దానాలు
- మతసామరస్యాన్ని చాటిన సహపంక్తి భోజనం





బంగారుపాళెం: ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు, శుభాకాంక్షలు తెలుపుకుంటున్న చిన్నారులు



యాదమరిలో పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకుంటున్న చిన్నారులు

చిత్తూరు రూరల్ (కాణిపాకం): చిత్తూరు నగరంలో సోమవారం బక్రీద్ పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం నుంచే మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు ప్రారంభమయ్యాయి. ప్రార్థనా స్థలాలన్నీ అల్లా నామస్మరణలతో మారుమోగాయి. మత పెద్దలు భక్తి శ్రద్ధలతో ప్రవచనాలు చేశారు. ముస్లింల రాకతో మసీదులు, ఈద్గాలు కళకళలాడాయి.

ఈద్గాలో...

బక్రీద్‌ను పురస్కరించుకుని ఈద్గాకు ముస్లింలు మత పెద్దతో కలిసి ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున ర్యాలీగా చేరుకున్నారు. తొలుత ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రొఫెసర్ అన్వర్ బక్రీద్‌ను ఉద్దేశించి ప్రసంగించారు. బక్రీద్ త్యాగానికి ప్రతీక అన్నారు. అల్లా నియమ నిబంధనలు పాటించి, ముస్లింలు తప్పక నమాజు చేయాలన్నారు. నీతి నిజాయితీని విడనాడకుండా బతకాలని సూచించారు. అల్లా సూచించే మార్గంలో నడిస్తే సుఖసంతోషాలతో వర్ధిల్లుతారని, హింసా మార్గంలో వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా సేవా గుణాన్ని అలవర్చుకోవాలని ప్రవచించారు. అనంతరం ముస్లిం సోదరులు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నారులు సైతం ఉత్సాహంగా కరచాలనాలు, ఆలింగనం చేసుకుని సందడిగా కనిపించారు. ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ ప్రార్థనలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. మిట్టూరు, రామ్‌నగర్‌కాలనీ, సుబేదార్‌వీధి, గంగనపల్లి, తేనెబండ, బజారువీధి, హైరోడ్డు, తుమ్మిందం, బీఎస్‌ఆర్‌పేట, తదితర ప్రాంతాల్లోని మసీదుల్లో ముస్లింలు పోటెత్తారు. భక్తిశ్రద్ధలతో తరలివచ్చి నమాజు చేశారు. అనంతరం ఖుర్బానీ పంపిణీ చేపట్టారు. బక్రీద్ రోజున ముస్లింలు మేకపోతు, పొట్టేలు మాంసాన్ని ఖుర్బానీ ఇవ్వడం ఆచారం. దీన్ని మూడు భాగాలుగా చేసి ఇళ్లకు తీసుకెళ్లడంతో పాటు బంధువులకు, పేదవారికి పంచిపెట్టారు. మధ్యాహ్నం మతాలకు అతీతంగా సహపంక్తి భోజనం చేసి మత సామరస్యాన్ని చాటారు.

పోలీసుల నిఘా..

బక్రీద్ పండుగ సందర్భంగా చిత్తూరు నగరంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పూర్తిస్థాయిలో నిఘా పెట్టారు. పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. మసీదులు, ఈద్గా వద్ద కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. ఆ ప్రాంతాల్లో ప్రశాంతంగా ప్రార్థనలు జరిగేలా..ముందస్తు చర్యలు తీసుకున్నారు. గిరింపేట మార్గంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చిత్తూరు–వేలూరు మార్గాల్లో తిరిగే వాహనాలను బైపాస్ మీదుగా మళ్లించారు.

జామియా మసీదు వద్ద

బంగారుపాళెం: బక్రీద్ పండుగ పర్వదినాన్ని సోమవారం మండలంలోని ముస్లింలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం 7.30 గంటలకు ప్రత్యేక ప్రార్థనలు చేయడానికి బంగారుపాళెం జామియా మసీదు వద్దకు చేరుకున్నారు. అనంతరం ప్రదర్శనగా మొగిలివెంకటగిరి గ్రామం సమీపంలో గల ప్రత్యేక ప్రార్థనా స్థలం (ఈద్గా)కు చేరుకున్నారు. అక్కడ ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. హజరత్ బక్రీద్ పండుగ విశిష్టతపై సందేశమిచ్చారు. అల్లా ఆదేశం ప్రకారం ఇబ్రహీం ప్రవక్త తన కుమారుడైన ఇస్మాయిల్‌ను బలి ఇవ్వడానికి తీసుకువెళ్లే సంప్రదాయాన్ని చిహ్నంగా బక్రీద్ పండుగను నిర్వహించుకుంటున్నట్లు వివరించారు. త్యాగానికి ప్రతీకగా బక్రీద్ పండుగను జరుపుకుంటారని అన్నారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ బక్రీద్ శుభాకాంక్షలను తెలియజేసుకున్నారు. పేదలకు దేవుని పేరుమీద ఖుర్బానీ ఇచ్చారు.

భక్తిశ్రద్ధలతో బక్రీద్

ఐరాల: త్యాగానికి, దైవంపై విశ్వాసానికి ప్రతీకగా నిలిచే పవిత్రమైన బక్రీద్ పండుగను సోమవారం ముస్లింలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక జామియా మసీదు పరిధిలోని ముస్లింలు, ముతవల్లీలు నూతన వస్త్రాల్ని ధరించారు. ఉదయాన్నే వీఎస్.అగ్రహారంలోని ఈద్గాకు తరలివెళ్లి మత గురువు ఆధ్వర్యంలో ప్రార్థనలు చేశారు. మతపెద్దలు బక్రీద్ సందేశాన్ని ఇచ్చారు. మహ్మద్ ప్రవక్త త్యాగానికి గుర్తుగా జరుపుకునే బక్రీద్ పర్వదినం త్యాగనిరతి, సహనం, పేదలపై జాలి, దయ కలిగి ఉండాలనే సందేశాన్ని ఇస్తుందన్నారు. ప్రతి ముస్లిం పంచ సూత్రాలను ఆచరిస్తూ అల్లాపై విశ్వాసంతో ప్రతిరోజు ఐదుసార్లు నమాజ్ చేయాలన్నారు. మహ్మద్ ప్రవక్త బోధించిన సమైక్యత, సోదర భావాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని ఆకాంక్షించారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ఘనంగా బక్రీద్ వేడుకలు

పూతలపట్టు/యాదమరి: మండలాల్లో సోమవారం ఘనంగా ఈద్గా వద్ద బక్రీద్ పండుగను ముస్లింలు నూతన దుస్తులు ధరించి ఘనంగా జరుపుకున్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని పురస్కరించుకొని బక్రీద్‌ని భక్తి, భావం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు, సంకేతమైన ఈ పండుగను పూతలపట్టు, యాదమరి మండలాల్లో ముస్లింలు పెద్ద సంఖ్యలో ఈద్గాకు వెళ్లి ఈద్ నమాజ్ చదివి ఘనంగా జరుపుకున్నారు. నమాజ్ అనంతరం ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ అంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం తమ పూర్వీకుల సమాధుల వద్దకు వెళ్లి దర్శించుకున్నారు. ముస్లిం సంప్రదాయాలతో పండుగను ఘనంగా జరుపుకున్నారు.



ఈద్గాలో ఆలింగనం చేసుకుంటున్న చిన్నారులు







ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న చిన్నారులు



ఐరాల: ప్రత్యేక ప్రార్థనలో ముస్లింలు

హంసపై కోదండరాముడి చిద్విలాసం





టి.పుత్తూరులో హంస వాహనంపై కొలువుదీరిన శ్రీరామచంద్రుడు, ధ్వజారోహణం నిర్వహిస్తున్న అర్చకులు

- వైభవంగా ధ్వజారోహణం
- టి.పుత్తూరులో బ్రహ్మోత్సవాలు ప్రారంభం

తవణంపల్లె: మండలంలోని టి.పుత్తూరులో కోదండరాముడు హంస వాహనంపై ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం ధ్వజారోహణం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం వేద పండితులచే సీతారామలక్ష్మణులు, ఆంజనేయస్వామికి అభిషేకం, అలంకరణ, పూజలు నిర్వహించి ధూపదీప నైవేద్యం సమర్పించారు. అనంతరం వేదపండితులు , కోదండరాముల దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలకు ముక్కోటి దేవతలకు పిలుపునిస్తూ ధ్వజస్తంభం దగ్గర ప్రత్యేక పూజలు చేసి ఆహ్వానించారు. అనంతరం భక్తులకు స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు.

భక్తిప్రపత్తులతో తిరుమంజనం

వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉభయదారులు కోదండరామిరెడ్డి కుటుంబసభ్యులచే స్వామికి తిరుమంజనం చేయించారు. ఉభయదారులైన సుబ్రమణ్యం నాయుడు కుటుంబసభ్యులు స్వామికి పాలాభిషేకం చేసి మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం ఉభయదారులు కుమారస్వామి రెడ్డి కుటుంబసభ్యులు స్వామికి ఊంజల్‌సేవను భక్తిప్రపత్తులతో నిర్వహించారు.

హంస వాహనంపై ఊరేగిన శ్రీరామచంద్రుడు

వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి హంస వాహన సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉభయదారులు స్వామికి పూజాసామగ్రి, ప్రసాదాలు, సుగంధపుష్పాలను మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకొచ్చి సమర్పించారు. వేద పండితులు ఉత్సవమూర్తి శ్రీరామచంద్రుడికి అభిషేకం, ప్రత్యేక అలంకరణ పూజలు చేయించి నైవేద్యం సమర్పించారు. సుగంధ పుష్పాలతో, విద్యుద్దీపాలతో అలంకరించిన హంసవాహనంపై శ్రీరామచంద్రుడు కొలువుదీరి పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులకు ఇంటింటా కొబ్బరికాయలు కొట్టి మంగళ, కర్పూర హారతులిచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

నేడు సింహ వాహన సేవ

బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం తిరుమంజనం, పాలాభిషేకం, ఊంజల్‌సేవ నిర్వహిస్తామని ఆలయ వంశపారంపర్య ధర్మకర్త సిద్దేశ్వర రెడ్డి, కార్యనిర్వాహకులు తెలిపారు. రాత్రి సింహవాహన సేవ ఉంటుందన్నారు.

ఘనంగా దుర్గాలమ్మ ఆలయ కుంభాభిషేకం

గుడిపాల: మండలంలోని బొమ్మసముద్రం గ్రామంలో సోమవారం దుర్గాలమ్మ ఆలయానికి కుంభాభిషేకం ఘనంగా జరిగింది. ఉదయం గోపూజ, వినాయకపూజ, విశ్వరూపదర్శనం, కలశపూజ, పూర్ణాహుతి, మృత్యుంజయహోమం , మహా కుంభాభిషేకం, ప్రాణప్రతిష్ఠ, మహానైవేద్యంతో పాటు తులసిమాల సేవ సాగింది. సుబ్రమణ్యస్వామిని ప్రాణప్రతిష్ఠ చేసి, హోమం నిర్వహించారు. దుర్గాలమ్మకు ప్రత్యేక పూజలు, అర్చన చేసి భక్తులకు ప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నదానం చేశారు.



హోమం నిర్వహిస్తున్న అర్చకులు





భక్తులకు దర్శనమిస్తున్న దుర్గాలమ్మ, అన్నదానం చేస్తున్న దాతలు

ఇంటర్ అడ్మిషన్ల కోసం అగచాట్లు



అడ్మిషన్ల కోసం ప్రచారం చేస్తున్న అధ్యాపకులు

గుడిపాల: మండలంలోని బొమ్మసముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ, సీఈసీ, ఎంఅండ్‌ఏటీ, సెరికల్చర్ కోర్సులు ఉన్నాయని, పదవ తరగతి పాసైన విద్యార్థులు ఇంటర్ మీడియట్ కోర్సు చదవడానికి అడ్మిషన్లు తీసుకుని కళాశాలలో చేరాలని ప్రిన్సిపల్ శరత్‌చంద్రశేఖర్ అన్నారు. చిత్తపార, శ్రీరంగంపల్లె, గొల్లమడుగు, కమ్మతిమ్మాపల్లె, రామాపురం గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందించారు. కళాశాలలో చేరిన విద్యార్థులకు ఉత్తమబోధన, మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించేలా శిక్షణ ఉంటుందన్నారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్నభోజనం, తల్లికి వందనం పథకం ద్వారా రూ.15వేలతో పాటు స్కాలర్‌షిప్ ఇతర వసతులు ఉంటాయని తల్లిదండ్రులకు వివరిస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ కళాశాలల పట్ల ఆసక్తి చూపక ప్రైవేట్ కళాశాలల వైపు చూస్తుండడంతో ప్రభుత్వ కళాశాలలో కనీస అడ్మిషన్లు చేయడం చాలా కష్ట కష్టమవుతుందని ప్రిన్సిపల్ తెలిపారు.



తల్లిదండ్రులతో మాట్లాడుతున్న అధ్యాపకులు

విద్యుత్ సమస్యలపై ఫోన్ చేయండి

చిత్తూరు కార్పొరేషన్: విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలపై ఫ్యూజ్ ఆఫ్ కాల్‌కు ఫోన్ చేయాలని ట్రాన్స్‌కో అర్బన్ డివిజన్ ఇన్‌చార్జి ఈఈ మునిచంద్ర తెలిపారు. టోల్ ఫ్రీ నంబర్‌కు 1912కు ఫోన్ చేయవచ్చన్నారు.

- నగరం–మిట్టూరు సెక్షన్ పరిధిలోని ఏఆర్ టాప్‌లైన్, గూర్సింగ్ పేట, కొండమిట్ట, మాదాగుడివీధి, పానియమ్మన్ వీధి, చర్చివీధి ప్రాంతాలకు ఏఈ (9440811825), గిరింపేట సెక్షన్ పరిధిలోని బాలాజీనగర్, గొడుగుమూరు, ఇరువారం, జానకరాపల్లె, శంకరయ్యగుంట, ప్రశాంత్‌నగర్ వాసులు ఏఈ (9440811826), సంతపేట పరిధిలోని డీఐరోడ్డు, హైరోడ్డు, జెండామాను, మార్కెట్‌వీధి, గంగనపల్లె, చవటపల్లె పరంగా ఏఈ (9400811830), కొంగారెడ్డిపల్లె పరంగా కట్టమంచి, లాయర్స్‌కాలనీ, ఎస్టేట్, బాపూజీనగర్, వెంగళ్రావుకాలనీ, పోలీసు కాలనీ, బీవీరెడ్డి కాలనీ, లక్ష్మీనగర్ కాలనీవాసులు ఏఈ(9440811827) లేని పక్షంలో డీఈ (9440811824)ను సంప్రదించాలన్నారు.
- రూరల్– 2 సబ్‌డివిజన్– ఆవులకొండ సెక్షన్ పరిధిలో ఎ.కాలేపల్లె, కేవీపురం, ముకలటూరు, పాచిగుంట, వేపంజేరి, వింజం వాసులు ఏఈ (9440811837), జీడీనెల్లూరు పరిధిలో 100 గొల్లపల్లె, ఎ.కొండేపల్లె, దామరగుంట, ఈ.కలవ, ఎట్టేరి, గారంపల్లె, కలిజివేడు, కొట్రకోన, నల్లేపల్లె, పి.కలవ, వేల్కూరు వాసులు ఏఈ (9440811838), పెనుమూరు పరిధిలోని బలిజపల్లె, గుంటిపల్లె, జీబీ పల్లె, కేసీపల్లె, కలువగుంట, కలికిరి, ఎల్‌కేపీ ఊరు, లంకెపల్లె, మత్తంపల్లె, పులికల్లు, ఎస్‌ఆర్ పల్లె, తిరుపల్లె వాసులు ఏఈ (9440811839), పూతలపట్టు పరిధిలో ఆకనంబట్టు, బైటపల్లె, బండార్లపల్లె, బొసిపల్లె, చామంతిపరం, చిట్టిపిరాల, ఈసీపల్లె, గొడుగుచింత, కేజీపల్లె, కేఆర్‌పురం, కాలెపల్లె, కొత్తకోట, ఎల్‌కేపూరు, ఎం బండపల్లె, ముత్తిరేవుల, నారాయణపల్లె, పాలకూరు, పేటమిట్ట, పోలవరం, రామాపురం, తానేపల్లె, వావిల్‌తోట, వేపనపల్లెవాసులు ఏఈ (9440811840) ను సంప్రదించాలని వివరించారు.
- పాలసముద్రం సబ్‌స్టేషన్ పరిధి లోని ఎ.మంగపురం, ఆముదల, ఎ.పుత్తూరు, జీఎంపురం, జేఎల్‌పురం, కే.రామాపురం, కొత్తకండ్రిగ, కే.జన్నపురం, మామిడిమానుమూల, మత్తవలం, మిధినాథ, నరసింహపురం, ఆర్‌కేపురం, ఎస్‌ఆర్ కండ్రిగ, ఎస్‌ఆర్ పురం, టీవీఎన్ పురం, టీఆర్ పురం, వనదుర్గాపురం, వెంగలరాజు కుప్పం వాసులు ఏఈ (9440811841), లేని పక్షంలో డీఈ 9440811836 ను సంప్రదించాలన్నారు.
- రూరల్స్–3 సబ్ డివిజన్–కొత్తపల్లెలో ఏఎల్‌పురం, బి.సముద్రం, సి.బండపల్లె, చీలాపల్లె, చిత్తపార, గుడిపాల, ఎస్.మంగళం, పానాటూరు, పేయనపల్లె, రామాపురం, రెట్టగుంట వాసులు ఏఈ (9440811832), రెడ్డిగుంట పరిధిలో అన్నుపల్లె, జి.బండపల్లె, ఎల్‌బీపురం, మాపాక్షి, నరిగిపల్లె, ఎన్‌ఆర్ కండ్రిగ, పెద్దిశెట్టిపల్లె, తుమ్మింద, వైఎస్సార్ నగర్, ప్రశాంత్‌నగర్, ఎస్‌సీటీ కాలనీవాసులు ఏఈ (9440811828), చిత్తూరు రూరల్స్ పరంగా 36 గొల్లపల్లె, అనంతాపురం, బీఎస్‌ఆర్ పేట, చింతలగుంట, దిగువమాసపల్లె, దొడ్డిపల్లె, గాండ్లపల్లె, కే చెర్లోపల్లె, కుర్చీవేడు, మురకంబట్టు, ముత్తుకూరు, ఓబనపల్లె, పాచిగుంట, పంట్రాంపల్లె, పూనేపల్లె, సిద్దంపల్లె, టి.వేపనపల్లె, తాళంబేడు ప్రాంతాలవాసులు ఏఈ నంబరు 9440811829 లేని పక్షంలో డీఈ 9493174269 లేదా టోల్ ఫ్రీ నంబరు 1912 నంబరు సంప్రదించాలని వివరించారు.